

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల  బుధవారం 8 జనవరి 2025  పేజీలు : 5 వేల : 2.00



విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో

పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181

8309605189


## పంచాయతీలతోపాటే మున్సిపల్ ఎన్నికలు




**మన వార్త** తెలంగాణలో పంచాయతీల కాలపరిమితి ముగిసి ఏడాది కావస్తోంది. మరోవైపు ఈనెల 26తో మున్సిపాలిటీల పదవీకాలం ముగియనుంది. దీంతో పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే 11 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు సవరించాలని నిర్ణయించింది. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. సంక్రాంతి తర్వాత రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. అయితే జనవరి 26న మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు కూడా ముగియనుంది. దీంతో రాష్ట్రం ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇస్పటికే సంక్రాంతి తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిపికేషన్ ఇచ్చి.. ఫిబ్రవరిలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. కులగణన వివరాలు ఇప్పటికే బీసీ డెడికేషన్ కమిషన్‌కు చేరడంతో త్వరలోనే రిపోర్ట్ ప్రభుత్వానికి ఇవ్వనుంది. దీని ప్రకారం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల అంశం పెండింగ్‌లో ఉండడంతోనే ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఆ సమస్య లేదు. దీంతో పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఇప్పటికే 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవల కొత్తగా 12 మున్సిపాలిటీలు, రెండు(మహబూబ్‌నగర్, మంచిర్యాల) కార్పొరేషన్లను ప్రబుత్వం ఏర్పాటు చేసింది.దీనిపై రెండు రోజుల్లో గెజిట్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో 129 మున్సిపాలిటీల పదవీకాలం జనవరి 26న ముగుస్తుంది. మరో ఏడు మున్సిపాలిటీలు కార్పొరేషన్ల టర్మ్ మే వరకు ఉంది. జీహెచ్‌ఎంసీ పదవీకాలం ఫిబ్రవరి వరకు ఉంది. ఈ ఏడాది డిసెంబర్, లేదా వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. గతంలో 138 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి 5 మున్సిపాలిటీలు(పాల్వంచ, జహీరాబాద్, మణుగూరు, ఆసిఫాబాద్, మంమర్రి)కు ఎన్నికలు జరగలేదు.ప్రభుత్వం ఇటీవల 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లతోపాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధి పెంచింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన చేసింది. 12 మున్సిపాలిటీల్లో కోహిర్, గుమ్మడిదల, గడ్డ పోతారం, ఇస్నాపూర్(సంగారెడ్డి జిల్లా), చేవెళ్ల, మెయినాబాద్(రంగారెడ్డి జిల్లా), మద్దూర్(కొడంగల్ నియోజకవర్గం), దేవకద్ర (మహబూబ్‌నగర్ జిల్లా), కేసముద్రం, స్టేషన్ ఘన్‌పూర్(వరంగల్ జిల్లా), అశ్వారావుపేట,(కొత్తగూడెం జిల్లా) ఏదులాలాపురం(ఖమం జిల్లా) ఉ ఆన్నయి. వీటిలో జనాభా, ఓటర్ల ప్రకారం ఈ ప్రాసెస్ పూర్తి కానున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ శివారులో ఉన్న 58 6గామ పంచాయతీలను సైతం శివారు మున్సిపాలిటీల్లో సర్కార్ విలీనం చేసింది. ఇక్కడ కూడా వార్డుల విభజన చేయనుంది. ఇవన్నీ నెల రోజుల్లో కొలిక్కి ఆరనున్నాయి. పంచాయతీ ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సమస్య ఉండదనే అభిప్రాయం కూడా ఉంది.లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం ఇటీవలే కుల గణన చేపట్టింది. ఇందుకు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తయింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వారంలోగా నివేదిక అందే అవకాశం ఉందని సమాచారం. దీని ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది.

## గాన కోకిల 32వ వార్షికోత్సవం




**జగిత్యాల డిసెంబర్ 7 మన వార్త ప్రతినిధి సాకేత**

జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక టౌన్ హాల్లో గాన కోకిల 32వ వార్షికోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రంగాలలో నిష్ణాతులైన వారికి అవార్డుల ప్రధానం జరిగింది .అందులో భాగంగా నాట్యమయూరి అంజనాశ్రీ , అలాగే వివిధ రంగాల్లో నిష్ణాతులైనటు వంటి వారికి నంది పురస్కారాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుష్ప టు సింగర్ ఫేమ్ లక్ష్మి,యూట్యూబ్ స్టార్ లాస్య స్మైలీ,పూజ నాగేశ్వర్ ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,జగిత్యాల్ సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం ,బృందావన్ రిసార్ట్ కొండలరావు ,ఉపాధ్యాయులు దేవేందర్, వొడ్నాల రాజశేఖర్ మరికొందరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచుతున్న బ్రోకర్లు, దళారులు




**మన వార్త** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీరో దందా జోరుగా నడుస్తోంది. ముఖ్యంగా జిల్లాలోని పలు మండలాల్లో,గ్రామాల్లో పత్తి కొనుగోళ్ల వ్యాపారం బ్రోకర్లు, దళారులు అక్రమంగా నడిపిస్తున్నారు.ఈ జీరో అక్రమ దందా వ్యాపారం జిల్లా వ్యాప్తంగా దళారులు, బ్రోకర్లు జోరుగా నడుపిస్తున్నారు. కొనుగోలు చేసిన పత్తిని సీసీఐ ప్రైవేట్ మిల్లులకు తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. రైతుల వద్ద తక్కువ రేటుకు కొనుగోలు చేసి మార్కెట్‌లో మాత్రం అధిక రేటుకు అమ్ముకుంటున్నారు. కాంటాల్లో మొగ్గ చూపుతూ కిలో కట్టింగ్ పేరుతో కోత పెడుతూ రైతులను నిండా ముంచుతున్నారు. ఇలా కొనుగోలు చేసిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తరలిస్తున్నారు. పత్తిని కొనుగోలు చేయడానికి రైతుల భూమి పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా, సెల్ నంబర్ కావాల్సి ఉండగా వీటిని కొనుగోలు చేసిన దళారులు, బ్రోకర్లు రైతుల నుంచి సేకరిస్తున్నారు. రైతుల పట్టా పాస్ పుస్తకం ఏ రకం పంట వేశారో తెలుసుకోవడానికి వ్యాపారులు కార్యాలయంలో ఓటీపీ ద్వారా తెలుసుకుంటున్నారు. పత్తి కొనుగోలు అయిన తర్వాత మొత్తం డబ్బులు ఒక రైతు అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారు. దీంతో అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేపాల్లో భూకంప బీభత్సం...




**మన వార్త** నేపాల్ భూకంపం బీభత్సం సృష్టించింది. టిబెట్ నేపాల్ సరిహద్దుల్లో మంగళవారం (జనవరి 7) ఉదయం 6.35 గంటలకు భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 7.1 తీవ్రత నమోదు అయింది.భూకంపం కారణంగా 30కి పైగా మంది చనిపోయారు. భూకంప ధాటికి ఇళ్లు నేలమట్టమయ్యాయి.యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. భూకంప కేంద్రం నేపాల్లోని లోబుచేకి వద్ద 93 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమైంది. నేపాల్ లో రెండుసార్లు భూప్రకంపనలు ఏర్పడ్డాయి. మరోవైపు బీహార్ తోపాటు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు ఏర్పడ్డాయి.

## కాల్వల నిర్మాణం వేగంగా పూర్తిచేయాలి కలెక్టర్ మనుచౌదరి

దుబ్బాక నియోజకవర్గంలో కాల్వల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ మనుచౌదరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం, భూసేకరణపై ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ఇతర మెయిన్ , డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణ సమస్యలను త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. కాల్వల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా కంప్లీట్?చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. ఇరిగేషన్,రెవెన్యూ, పోలీస్, సర్వే అధికారులు చెరువు శిఖంలో పంటలు వేయకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి వంగిన కరెంట్ పోల్స్, వైర్స్,చెడిపోయిన ట్రాన్స్?ఫార్మర్స్ ను పరిశీలించి సరిచేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్?కలెక్టర్ అబ్దుల్ హమీద్, కాళేశ్వరం ప్రాజెక్టు యూనిట్ 1 స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ గీత, ఇరిగేషన్ ఈఈ నారాయణ, ఎలక్ట్రీసిటీ ఎస్ఈ చంద్రమోహన్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మేడారం మినీ జాతర




**మన వార్త** దక్షిణ కుంభమేళగా ప్రసిద్ధ గాంచిన మేడారం మినీ జాతర తేదీలు ఖరారు అయ్యాయి. 2025, ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకూ మేడారం మినీ జాతర జరగనుంది.మేడారం మినీ జాతర ఏర్పాట్లపై మంత్రి సీతక్క అధికారులతో మంగళవారం (డిసెంబర్ 7) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్?కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు, మేడారం పూజారులు హాజరయ్యారు. మేడారం మినీ జాతర తేదీ, ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఫిబ్రవరి 12 నుంచి 15వ వరకు మేడారం మినీ జాతర నిర్వహించాలని డిసైడ్ అయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. పూర్వపు వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరగా ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. సమ్మక్క –సారక్కలను భక్తుల కష్టాలను కడతేర్చే వనదేవతలుగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే ఆపద్బాంధవులుగా గుర్తించి వనదేవతలుగా పూజిస్తున్నారు. కోయ గిరిజనుల ఉనికి కోసం పోరాడి వీర మరణం పొందిన సమ్మక్క, –సారలమ్మ జాతర ఓరుగల్లును పాలించిన ప్రతాపరుద్రుడు కాలం నుంచి కొనసాగుతున్నట్లు స్థలపురాణాలు చెప్తున్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర. 1996లోనే ఈ జాతరను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించారు. భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే జాతర ఇదే.

# ప్రజల రక్షణ పోలీస్ బాధ్యత

**-నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.....**

**-మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి...**



**మంచిర్యాల్ జనవరి 07 (మన వార్త ప్రతినిధి ఎల్.మహేష్)** ఈ రోజు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ని అంగడి బజార్ ఏరియాలో తెల్లవారుజామున మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా, కాలనీ లో తనిఖీ లు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో పరిశీలించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు. 10 లీటర్ల గుడుంబా పట్టివేత కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా అంగడి బజార్ కి చెందిన ఒక మహిళ ఇంటిలో ఐదు లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా గుర్తించి, కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా గూడెం కు చెందిన ఒక వ్యక్తి ఆ ఏరియాకి ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మడానికి రాదా అతని దగ్గర నుండి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

**-ప్రిన్సిపాల్ జి.గంగాధర్..**



**ఇల్లంతకుంట జనవరి: 07 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యా సంవత్సరానికి గాను 6,వ తరగతి లో 100 సీట్లకు 2025-26 ప్రవేశం పొందడానికి,7,8,9,10వ తరగతులలో మిగిలిన సీట్లకు గాను ప్రవేశం పొందడానికి ఈ నెల 8,వ తేది నుండి ఫిబ్రవరి 28,వ తేదీ వరకు ఆన్లైన్ లో మీ సేవలో దరఖాస్తు చేసుకోవలసిందిగా రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి.గంగాధర్ ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 3,వ తేదీ నుండి వెబ్సైట్లో హాల్ టికెట్స్ అందుబాటులో ఉంటాయి. అలాగే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పాఠశాలలో ప్రవేశ పరీక్ష మొదలగు సమయాలు. 6,వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 13 వ తేది ఆదివారం ఉదయం10:00 గంటల నుండి 12:00 గంటల వరకు,7 వ తరగతి నుండి 10,వ తరగతి వరకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి 4:00 గంటల వరకు ప్రవేశ పరిక్ష ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి.గంగాధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..




**ఇల్లంతకుంట జనవరి: 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు రాణి,డిటిఎఫ్ మండల అధ్యక్షుడు తూముకుంట నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతన పిఆర్సీని వెంటనే అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలనిఅన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఆనంద్ కుమార్,దావీద్,సురేష్,సంజీవ్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిమ్స్ హాస్పిటల్ పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ జనవరి 7 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ లో నిర్మిస్తున్న టిమ్స్ హాస్పిటల్ ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించారు. నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ టిమ్స్ హాస్పిటల్ ఆగస్టు చివరికల్లా పూర్తి చేసి సెప్టెంబర్ లో ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కోడ్ కారణంగా కొంత ఆలస్యమైందని కానీ ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయని ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని మిగతా పనులు కూడా వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను మంత్రి ఆదేశించారు. నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కూడా పర్యవేక్షిస్తున్నారని ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి కట్టుబడి ఉందని వారికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి టిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తుంద ని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయి ప్రారంభమైతే నగరంలోని ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ఉన్న పలు జిల్లాల ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ హాస్పిటల్ లో అన్ని విభాగాలకు చెందిన అత్యాధునికమైన చికిత్స అందుబాటులో ఉంటుందని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారనికై ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో జరిగే ధర్నాలను జయప్రదం చేయండియర్రగాని కృష్ణయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7 (మన వార్తా ప్రతినిధి )** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని,ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయాల వద్ద సమస్యలపై జరుగు ధర్నాలలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ధర్నా కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ మీటింగ్ లో కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి ఈఎస్ఐ కి చెల్లించవలసిన డబ్బులను తక్షణమే జమ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని,కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్ , సెమిస్కిల్డ్ , హైలీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని తదితర సమస్యల సాధన కోసం ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న జీఎం కార్యాలయాల వద్ద ధర్నాలలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం చంద్రశేఖర్, కే నరసింహారావు, వినోద, అనసూర్య ,శేఖర్, లక్ష్మి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవు కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు ఈ రోజు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రదాన కూడళ్ల వద్ద నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను ఆపి వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోజు సుమారుగా నంబర్ ప్లేట్లు లేని 40 వాహనాలను ఆపి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చైన్ స్నాచింగ్ మరియు దొంగతనాలకు పాల్పడే నేరస్తులు ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను వినియోగిస్తున్నారని, అట్టి నేరాలను అదుపు చేయడం కోసమే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# 11తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్

**- 2025 పోటీలలో పతకాలను సాధించిన ఏఆర్ హెడ్కానిస్టేబుల్ వీరభద్రం ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )** జనవరి 4,5 తారీఖులలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి బాలయోగి స్టేడియం నందు జరిగిన 11తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2025 పోటీలలో ఒక బంగారు మరియు రెండు వెండి పతకాలను సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం ని ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సన్మానించారు. 50-55 సంవత్సరాల వయసు కలిగి 5,1500మీటర్స్,400 మీటర్స్ పరుగు పందెం విభాగాలలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం 1500 మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని,మరియు 400 మీటర్ల విభాగాలలో వెండి పథకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ 50 సంవత్సరాల వయసు పైబడి కూడా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన వీరభద్రం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలు తమ శారీరక సామర్థ్యాన్ని చాటుకునే విధంగా కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలని తెలిపారు. త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా మరిన్ని పథకాలు సాధించి తనకు మరియు పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం వీరభద్రం ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు,కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా నవంబర్ 07(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి ,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సమీక్షలో ముఖ్యంగా చర్చించిన అంశాలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్కి. స్మార్ట్ సిటీ నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై చర్చించారు. నగరంలో పార్క్ లలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమత్తులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. బాలసముద్రం, పోతన నగర్ లలో ఉన్న జిడబ్ల్యూఎంసి డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని సదరు కాంట్రాక్టర్ తీసుకున్న పనులను అన్నింటిని సమవుజ్జీగా ప్రారంభించాలని నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ అనుగుణంగా నగరంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు ప్రత్యేక అధికారాలు జారీ. హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే రోడ్డు పై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుంది. ప్రధాన రహదారుల్లో ఉన్న భవనాలకు వెనక్కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందించనున్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మరిన్ని కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆర్డీవో రాథోడ్ రమేష్,మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,ట్రాఫిక్ ఏసీపీ ,భాను కిరణ్,కుడా ఈ ఈ భీం రావు,ఇరిగేషన్ ఇ ఇ సీతారాం నాయక్,ఆర్ అండ్ ఇ ఇ బి. సురేష్ బాబు, హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, తహసీల్దార్లు భావ్ సింగ్,శ్రీపాల్ రెడ్డి మరియు ఆర్ అండ్ బి,టౌన్ ప్లానింగ్,స్మార్ట్ సిటీ,విద్యుత్తు శాఖ,గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ 7 రోజుల హుండీ ఆదాయం..



**వేములవాడ, జనవరి 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రూ. 1కోటి, 28లక్షల, 78 వేల, 106 రూపాయలు. (1,28,77,106, రూపాయలు)బంగారం: 305 గ్రాముల వెండి: 8 కిలోల 200 గ్రాములు,హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ రెడ్డి , ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ , ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శివ రామకృష్ణ భజన మండలి వారు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

## వేములవాడలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు




**-రైతుబంధుకు ఎగనామం పెట్టిన రేవంత్ సర్కార్..**

**-రైతు భరోసాకు 12000 కదా 15000 ఎప్పుడు ఇస్తార స్పష్టత ఇవ్వండి..**

**వేములవాడ, జనవరి 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులలో కోత విధించిన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక వైఖరికి నిరసనగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ%డ% రూరల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా అర్ధనగ్న ప్రదర్శనలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు గోస్కుల రవి, రూరల్ సెస్ డైరెక్టర్ దేవరాజం,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్తపు రాజు, కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, కొండ కనకయ్య, మాజీ సర్పంచులు ఏష తిరుపతి, కట్కం మల్లేశం, పిట్టల వెంకటేశం, వెంకట్ రెడ్డి,సుమన్,తిరుపతి, అంజి రెడ్డి, మ్యాకల్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మండ్లు, మాజీ వైస్ చైర్మన్ వెల్మ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిరుపతి,రాజేందర్, అంజనీ కుమార్,పాక్స్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గన్నమనేని రామారావు, మాజీ ఉప సర్పంచులు నల్ల సతీష్ రెడ్డి, పసుల అంజి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్, వాసాల శ్రీనివాస్, గుడిసె అనిల్,దేవరాజు, మహేందర్ యాదవ్,పర్వేజ్, షౌకత్, ఆంజత్ పాషా, మైలారపు రాము, ఐత వెంకటేశం, సాయి గౌడ్,వాసు, నీరటి కిరణ్,రవి, విజయ్ యాదవ్,మహేష్,గౌడ్,రాంబాబు,కుమార్,దిలీప్,నరేష్,సాగర్,తదితరులు.

## అనంతారం లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**ఇల్లంతకుంట జనవరి: 07 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఆనంతారం గ్రామంలో మంగళవారం మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజి ఉపాధ్యక్షులు,గ్రామ మాజీ సర్పంచ్ బొల్లం రేణుక-వెంకటేశం గారి గృహంలో అయ్యప్ప మహ పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవం గా నిర్వహించారు.గురు స్వాములు ఎర్రోజు గోపాల్ చారి,రఘు స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప,శరణం శరణం అయ్యప్ప,స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అనంతారంలో మార్మోగింది.ఈ మహ పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్టీసి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు




**జగిత్యాల జనవరి 7 (మన వార్తా ప్రతినిధి సాకేత)** జగిత్యాల ఆర్టీసి బస్టాండ్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి, శ్రీనివాన్.పాల్గొన్న అభిలాష్, రామారావు, పట్టణ సీఐ వేణుగోపాల్, జగిత్యాల డిపో మేనేజర్ జి సునీత,కవిత శ్రీనివాస్.ఈ సందర్భంగా డి.టి.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రతి డ్రైవర్ గారు చాలా ఏకగ్రత తో డ్రైవ్ చేయాలనీ, అలాగే సెల్ఫోన్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, బస్సు లో ఉన్న ప్రయాణికుల గురించి మరియు రోడ్డు పై ఉన్న పాదాచారుల గురించి ఆలోచిస్తూ డ్రైవ్ చేయాలనీ ఆర్టీసి డ్రైవర్లకు సూచించారు, మైనర్లకి వాహనాలు ఇస్తే వాళ్లు చేసే ప్రమాదాల వల్ల వాళ్ళ తల్లిదండ్రులకు శిక్షలు పడతాయని, మరియు డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు,మెలకువలు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదురాలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కోసం అవగాహన సదస్సు




**జగిత్యాల, జనవరి 7 (మన వార్తా ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు రోడ్డు భద్రత అవగాహన సదస్సు మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు భద్రత నియమాలు పాటించాల్సిన జాగ్రత్తలు గురించి జగిత్యాల జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వేణుగోపాల్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజయ్య మరియు పాఠశాల సిబ్బంది రామకృష్ణ, కృష్ణయ్య ,చంద్రశేఖర్, రమణ చారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయండి



**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు..**

**హనుమకొండ జిల్లా జనవరి07(మనవార్తప్రతినిధి కొడిపాకశ్రీకాంత్):** ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్సను అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు.రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత జాతర ను విజయవంతంగా నిర్వహించిన విధంగానే ఈ జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ఈ జాతర ను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో కూడా చైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు.ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ,విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు.జాతర కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి,టెస్కాబ్ రాష్ట్ర చైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి, ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం రోజున శ్రీ మంటప హనుమాన్ దేవాలయం వద్ద భజన కార్యక్రమం




**వేములవాడ జనవరి 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శుక్రవారం రోజున ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మంటప హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించబడుతుందని శ్రీ మంటప భజన మండలి అధ్యక్షులు కటకం నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా తెలిపారు. కార్యక్రమం అనంతరం అల్పాహారం కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి సత్యనారాయణ, చేపూరి సురేష్,పోకల రాజేందర్,చేపూరి సత్తయ్య, చీకోటి రమేష్, కొత్త అనిల్,కటకం అశోక్, చింత నందయ్య, సూర రమేష్, చకినాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అడ్మిషన్ల కోసం అధ్యాపక బృందం ఊరూరా ప్రచారంకు శ్రీకారం




**జగిత్యాల ,జనవరి 7 (మనవార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ 2025-26 విద్యా సంవత్సరంలో కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికిగాను కళాశాల ప్రిన్సిపాల్ డా. అరిగెల అశోక్ ఆధ్వర్యంలో, వైస్ ప్రిన్సిపాల్ డా.ఆడెపు శ్రీనివాస్, అధ్యాపక బృందం పట్టణ మరియు సమీప గ్రామాలలో గ్రామీణ పేద మరియు వెనుకబడిన వర్గాలవారిని కలిసి వారి వారి పిల్లలను జిల్లాకేంద్రంలోని శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని కోరుతూ, ప్రత్యేకంగా ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా, మంగళవారం ఉదయం 11-30 గంటల ప్రాంతంలో కళాశాలనుండి ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో ఉన్న వసతులు, మంచి విద్యను అందించేందుకు అధ్యాపకబృందం, లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ, క్రీడా సౌకర్యాలు తదితర అంశాలను వివరించారు. పట్టణ మరియు సమీప గ్రామాలలో గ్రామీణ పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదిలాంటిది జిల్లాకేంద్రంలోని శ్రీ కాసుగంటి నారాయణరావు ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల అని పేర్కొన్నారు. తమ అధ్యాపక బృందమైన %అఎ% కో ఆర్డినేటర్, జువాలజీ విభాగం పి. రాజు, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. %+ఎ=% సాయిమధుకర్, పి.జి కో ఆర్డినేటర్, కామర్స్ విభాగం అంకం గోవర్ధన్, లైబ్రరియన్ కే. సురేందర్ తో పాటు పలువురు పట్టణ మరియు సమీప గ్రామాలలో పర్యటించి, అన్ని హంగులున్న ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల కోసం అవగాహన చేపడతారని వివరించారు.ఇంకా, కళాశాలకు 32 ఎకరాల భూదాత శ్రీ కాసుగంటి నారాయణరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కాసుగంటి ట్రస్ట్ పేరిట, రాష్ట్ర బార్ కౌన్సిలర్ సభ్యులు కాసుగంటి లక్ష్మన్ కుమార్ నేత్రుత్వంలో ప్రతీ సంవత్సరం నాలుగు విభాగాలలో ప్రథమ స్థానం పొందిన నలుగురు విద్యార్థులకు సుమారు 2 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుందడం హర్షనీయమని కళాశాల పూర్వ విద్యార్థి, అలుమ్ని సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ అన్నారు. గ్రామీణ పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఎంతగానో ప్రోత్సామునిస్తుందన్నారు.కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.అరిగెల అశోక్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఆడెపు శ్రీనివాస్ లతోపాటు అధ్యాపాక బృందం మరియు కళాశాల పూర్వ విద్యార్థి, అలుమ్ని సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, సిబ్బంది కందుకూరి శ్రీనివాస్, వేణు, గణపతి, ప్రమోద్, దివ్యరాణి, స్వరూప, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకై భవిష్యత్తు పోరాటాలు




**-మాజీ ఎంపీ మీడియం బాబురావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7 ( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి ప్రజలను కలుపుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలు ఏవి పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తామని ఇచ్చిన హామీ నుండి ఎలా వైదొలగాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. రైతుబంధు ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాకుండా కోత విధించడం రైతులను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను సహించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా అగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకై క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్ ఎం జ్యోతి లిక్కీ బాలరాజు కే బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ కె శ్రీధర్ దొడ్డ రవి భూక్య రమేష్ వీర్ల రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు కాలంగి హరికృష్ణ తులసిరామ్ ఎస్ లక్ష్మి సత్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లా డప్పు కళ నాయకుల నుతన కమిటి నియామకం



**వేములవాడ జనవరి 07 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ ఫిబ్రవరి 7 న వేల గొంతులు లక్షల డబ్బులతో మహా ప్రదర్శన విజయవంతం చేయడం కొరకు డప్పు కళా నాయకుడు రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచే భరత్ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి డప్పు కళ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా డప్పు కళా నాయకుల జిల్లా కమిటీ నియమించారు జిల్లా అధ్యక్షులుగా గజ్జల అశోక్ ఉపాధ్యక్షులుగా ఎలుపుల దేవయ్య ప్రధాన కార్యదర్శిగా అంతడుపుల గణేష్ కార్యదర్శిగా పూడూరి సంజీవ్ పోతూరు రాజు గౌరవ అధ్యక్షులుగా ఆకునూరి దేవయ్య మాట్ల తిరుపతిని నియమించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ గుండా థామస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ గుండేటి రాజు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి కో కన్వీనర్ సవణపల్లి రాకేష్ దొబ్బల ఆనంద్ వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ చందుర్తి మండల అధ్యక్షులు తర్రీ శంకరయ్య ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు కొమ్ము శంకర్ సాగర్ శ్రీధర్ మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గజ్వేల్ విమార్ట్ 4 వ వార్షికోత్సవం వేడుకలు




**గజ్వేల్ జనవరి 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన విమార్ట్ షోరూం వినియోగదారుల మన్నన పొందుతూ మంచి గుర్తింపు పొందింది మంగళవారం విమార్ట్ యాజమాన్యం వారు మాట్లాడుతూ వినియోగదారుల మన్నన పొందే విధంగా నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు హెూల్సేల్ రిటైల్ అమ్ముతూ అందరి ఆదరణతో 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రోజు 4 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వినియోగదారులకు సంక్రాంతి ఆఫర్స్ నిత్యవసర సరుకులపై మంచి డిస్కౌంట్ ఉన్నాయని ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు చుట్టూ ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెసు నాయకులు జమ్మికుంటలో సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పిసిసి పిలుపు మేరకు, ఇంచార్జి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పట్టణంలోని చౌక్ వద్ద ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే దశలవారీగా హామీలను నెరవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఏర్రం సతీష్ రెడ్డి , పాతకాల అనిల్, పంజాల అజయ్ గౌడ్, కౌన్సిలర్ కుతాడి రాజయ్య, పాతకాల సతీష్, అనిల్, మైస సురేష్, చందర్, మార్కెట్ డైరెక్టర్ సూర్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన డి.ఎం.హెచ్.ఓ



**గజ్వేల్ జనవరి 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మంగళవారం రోజు డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పల్వాన్ కుమార్ చేతుల మీదుగా తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్, రాజ్ కుమార్, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలం నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, అడ్వైజర్ దాసరి సుజాత, ఈసీ మెంబర్ బైరు స్వరూప, టి.రాము, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ




**గజ్వేల్ జనవరి 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో, స్థానిక ఆర్యవైశ్య నాయకుడు నాగరాజు సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రతి మంగళవారం దాతల సహకారంతో హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ కార్యక్రమం అభినందనీయమని, ఈరోజు మాకు పులిహోర పంపిణీ చేయడానికి అవకాశం కల్పించిన హనుమాన్ భక్త బృందం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నోముల మహేందర్,రవీందర్,ప్రభాకర్, నాగరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలం బీజేపీ



**గజ్వేల్ జనవరి 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ సర్కార్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి, వెంకటరమణ, అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణ, దారం గురవారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమైందని, రైతులకు రైతుబంధు 15000 ఇస్తామని, మోసం చేస్తుందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ధరణి లో సమూల మార్పులు చేసి అసైన్ ల్యాండ్, లావని భూమి పట్టా చేసి రైతులకు ఇస్తా అని హామీ ఇచ్చిందని ఆ హామీని తుంగలో తొక్కిందని అన్నారు మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో ప్రభుత్వం గతంలో తీసుకున్న రైతుల భూములను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐఐసి కి దారాదత్తం చేసి బడా కంపెనీలకు వంత పాడిందని, మత్తడి మైసమ్మ దేవాలయం ఉదంతం ఇటీవల మనం చూసామని మత్తడి మైసమ్మ దేవాలయానికి చెందిన భూమి అన్యాక్రాంతమైందని, ఇలా రాష్ట్ర మొత్తం చాలా చోట్ల దేవాలయాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వెంటనే రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవాలయాల భూములు పరిరక్షించాలని లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి,మహేందర్, బారు అరవింద్, సందీప్, రాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి..

**-మెప్మా పిడి వేణుమాధవ్.**




**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):** కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని,మహిళలు ఆర్థికంగా ఎదగాలని మెప్మా పిడి వేణుమాధవ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ లు మంగళవారం సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు.వీధి వ్యాపారులు విధిగా ఋణ%శీ% తీసుకొని కట్టుకోవాలని సూచించారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ ( భీమా) కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సిఎల్ ఏర్పిలు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గోన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు

**-బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో ఎస్ఐ సతీష్..**




**జహీరాబాద్, జనవరి 7 (మన వార్తా):** బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కోహీర్ ఎస్ఐ సతీష్ అన్నారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలల హక్కులు, చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్ లో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఆడ పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, బాలల హక్కులు, బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా, కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్నారు. ఆన్లైన్ ద్వారా మోసపోయిన, చైల్డ్ లేబర్, మాదక ద్రవ్యాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, వంటి అంశాలపై విద్యార్థులు అవగహన కలిగి ఉండాలని సూచించారు. బాలలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా హెల్ప్ లైన్ నెంబర్స్ 181, 1098, 100, 1930 లకు ఫోన్ చేయాలని జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి అన్నారు. కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ విశాల, దిగ్వాల్ స్కూల్ ఇంచార్జి హెచ్ఎం రవీందర్ ఉపాధ్యాయులు రాంచందర్ భీమ్ వంశి, ప్రమీల, షి టీమ్ పోలీస్ భారత్, తయాబా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేపర్ కైట్స్ ర్యాలీ ని నిర్వహించి న సుజాత విద్యానికేతన్ పాఠశాల

**-పతంగులకు చైనా మాంజాలను వాడొద్దు...**
**-కార్పోరేటర్ శివకుమార్...**







**హసన్ పర్తి జనవరి 07(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** ప్రాణాంతకమైన ప్లాస్టిక్, చైనా మాంజా దారాలను పతంగులకు వాడొద్దని హసన్ పర్తి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ కోరారు.మంగళవారం 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో సుమారు 500 విద్యార్థినీ, విద్యార్థులతో చేపట్టిన పేపర్ కైట్స్ ర్యాలీని గురుమూర్తి శివకుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కాగితపు గాలిపటాలకు చైనా మాంజాను వాడకుండా నూలు దారాలనువాడుతూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు. చైనా మాంజా దారాలతో గాలిపటాలను ఎగురవేయడం ద్వారా పక్షులు,జంతువులు చివరికి మనకు సైతం ప్రాణాంతకంగా మారుతున్నదని అన్నారు. పాఠశాల పర్యావరణ మిత్ర ఆధ్వర్యంలో పేపర్ కైట్స్ ర్యాలీ నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాంకర్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో అనేక పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టుతున్నామని తెలిపారు.భవిష్యత్తులో పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేదం, నీటి సంరక్షణ,పర్యావరణహిత దీపావళి, హెూలీ పండుగలను నిర్వహిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ ఈ ప్రవీణ్, ఈ వెంకటేశ్వర్లు, వై అరుణ, సిహెచ్ సుచిత్ర, సిహెచ్ సంధ్య, జి సంధ్య, సరిత, గీత రాధాకుమారి సబిహా,ప్రవళిక,మౌనిక తదితరులు పాల్గోన్నారు.

## మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దు..

**-ఎస్సై సౌమ్య..**




**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):** మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్పరిణామాల గురించి ఎక్సైజ్ ఎస్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దనీ జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య తెలిపారు.జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్,మాదకద్రవ్యాల పై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో డ్రగ్స్ అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడంతో పాటు అనేక నేరాలకు దగ్గరవుతున్నారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు,గుట్కాలు ప్రమాదకరమన్నారు.సరదాకోసం ఒక్కసారి మాదకద్రవ్యాలు వాడితే అది వ్యసనంగా మారి జీవితాన్నే హరించి వేస్తుందని చెప్పారు. తమలాగా తమ పిల్లలు కష్టపడకూడదు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదిగి సమాజంలో గౌరవంగా బ్రతకాలని రెక్కలు ముక్కలు చేసుకుని చదివిస్తున్నారు మీ తలిదండ్రులు అని విద్యార్థులు చెప్పారు.శ్రద్ధగా చదువుకుని తల్లి దండ్రుల కళలను నెరవేర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం సౌమ్య, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య,సిబ్బంది మహేష్, ఫయాజోద్దీన్ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై శాసనసభ్యులు కూనంనేని గ్రామస్థాయి సమావేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7 ( మన వార్త ప్రతినిధి జక్కులసంపత్ కుమార్ )**లక్ష్మీదేవి పల్లి మండలం దుధ్యా తండా, మునియా తండా, సూర్య తండా,హార్య తండా, గ్రామాల ప్రజలతో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సమావేశం అయ్యారు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి కావలసినటువంటి నిధులు ఈ ప్రాంత ఉపాధి అవకాశాలపై గ్రామస్థాయి సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ దిష్టికి తీసుకు వెళ్తున్నానని మనమంతా గ్రామస్థాయి సమస్యల పట్ల సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసం ఒక్కటిగా ఉండాలని, ఎప్పుడూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సాధ్యమైనంతవరకు గ్రామస్థాయి సమస్యల పరిష్కారం కోసం నా వంతు నేను కృషి చేస్తానని వారు పేర్కొన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు కంటెం శ్రీనివాస్,దేవరగట్ల రాంబాబు, లగడపాటి రమేష్,మిర్యల రాము తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించారు



**హుజూర్ నగర్ జనవరి 7 మనవార్త** అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలన పూర్తి అయినా నేటి వరకు ప్రత్యేక శాఖగా గుర్తించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో మోతే మండలం బుర్కచర్ల లో మెడ పై కత్తి పెట్టుకొని వికలాంగుల వినూత్న నిరసన తెలిపారు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి వికలాంగుల సంక్షేమ శాఖకు 3000 కోట్లు నిధులు కేటాయించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడడంతోపాటు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని వెంటనే ప్రత్యేకంగా సమావేశపరిచి ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగుల సమాజానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సీనియర్ నాయకుడు ఉప్పునూతల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి సంఘం బుర్కచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పేరెల్లి బిక్షం ఉపాధ్యక్షులు సురేష్ జిల్లా మహిళా నాయకురాలు వీరమ్మ సంఘం జిల్లా సీనియర్ నాయకులు జంజిరాల సుధాకర్ సంఘం మండల అధ్యక్షులు పిడమర్తి సైదులు మహిళ నాయకురాలు బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం మరియు ఉర్సు ఉత్సవాలు



**హుజూర్ నగర్ జనవరి 07 మన వార్త** సూర్యాపేట పేట జిల్లా కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలు రెండు రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా జరిగాయి మొదటి రోజు సోమవారం ముజావర్ల ఆధ్వర్యంలో హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం ఊరేగింపు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా పూర్తి చేసుకొని రెండో రోజు మంగళవారం రాత్రి హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు మహోత్సవం నిర్వహించారుహజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ సందల్ మరియు ఉర్సు సందర్బంగా కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసిఫ్ అలీఫాహిద్ బాబావస్తి బాబా ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి మునీర్, నసీర్ ఉద్దిన్, మస్తాన్, వాసిల్,వస్సి,సహర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**-ఎస్సై శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట జనవరి: 07 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో మంగళవారం రోజున పోత్తూరు గ్రామ శివారు లో బిక్కవాగు లో నుండి వెల్జిపూర్ గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని పక్క సమాచారంతో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అక్కడికి వెళ్లి ట్రాక్టర్ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకతో ఉన్నటువంటి అట్టి ట్రాక్టర్ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.పట్టుబడిన నిందితుని వివరాలు వెల్జిపూర్ గ్రామానికి చెందిన సోనవేని నాగరాజు రిమాండ్ కి పంపించామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ద్విచక్రవాహన దారులకు అవగాహన కార్యక్రమం



**-ఎస్ఐ ముత్తయ్య దిశానిర్దేశం..**

**హుజూర్ నగర్ జనవరి 7 మనవార్త** సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని భద్రతా నియమాలను పాటించకపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా తమ వాహనం యొక్క ఆర్సీ మరియు లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు టూ వీలర్స్ నడిపే వాహనదారులకు హెల్మెట్ ఒక రక్షణ కవచమని వివరించారు ఈ సందర్భంగా హెల్మెట్ తప్పక దరిస్తామని ద్విచక్ర వాహన దారులతో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఉపేందర్, జహీర్, కాశయ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి



**-తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ మండల సమితి..**

**హుజూర్ నగర్ జనవరి 7మన వార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికే ఋణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించి నేటికీ కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం రైతులపట్ల ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యం కు నిదర్శనమని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగవారం గరిడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ బండా కవిత కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు లక్షలు పైబడి ఋణం తీసుకున్న వారు పై పైసలు వారి ఖాతాలలో బ్యాంకులలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామన్నా ప్రభుత్వ పెద్దల మాటలు ఎక్కడ అమలు కాలేదని, రైతులు బ్యాంకులలో పైసలు చెల్లించి నెలలు గడుస్తున్నా, వారి అకౌంట్లలో పైసలు జమ కాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేకుంటే ఎప్పుడు జమ చేస్తారో చెప్పి, రైతులను ఆదుకోవాలి తప్ప రైతులను గందరగోళం చేయటం తగదన్నారు.రైతు భరోసా ఎకరానికి 7500 వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు 6000 రూపాయలు ఇస్తామని చెప్పటం రైతులను మోసం చేయడమేనని, ఆయన అన్నారు. వానకాలం, వేసంగి రెండు కార్లకు కలిపి,ఎకరాకు 15000 రూపాయలు వేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి చేవ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు షేక్ నబిసాహెబ్, పందిరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా అమ్మితే చర్యలు తప్పవు..



**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**

చైనా మాంజా తో ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ హెచ్చరించారు.జమ్మికుంటలో గాలిపటాలు అమ్ముతున్న పలు దుకాణాలలో పట్టణ సీఐ వరంగంటి రవి మంగళవారం తనిఖీ చేశారు. చైనా మాంజాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయనీ, రాష్ట్ర ప్రభుత్వం చైనా మాంజాలను బ్యాన్ చేయడంతో వాటిని ఎట్టి పరిస్థితుల్లో అమ్మకూడదని షాపు నిర్వాహకులకు సూచించారు. చైనా మాంజాలను అమ్మినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుడు కొల్లూరి శ్రీనివాస్ గుప్తాకు సన్మానం



**వేములవాడ, జనవరి 07, (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణానికి చెందిన పాత్రికేయుడు కొల్లూరి శ్రీనివాస్ ఎన్యూజె (ఐ) నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సిద్దంశెట్టి వేణు మాట్లాడుతూ ఎన్యూజె (ఐ) నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఆర్యవైశ్య కుల బాంధవుడు, పాత్రికేయుడు కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఎన్నిక కావడం అభినందనీయమని, ఇలాంటి ఉన్నత పదవులు కొల్లూరి శ్రీనివాస్ కు మరెన్నో వరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్, మద్ది సత్య నారాయణ, గౌరవ సభ్యులు పోకల అశోక్, పట్టణ సేవాదల్ కమిటీ అధ్యక్షుడు మాడిశెట్టి కృపాల్ పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు అందుచేత...



**లక్షెట్టిపేట జనవరి 7(మన వార్త రిపోర్టర్ మధు చారి)**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితుడికి పోస్టల్ ప్రమాద భీమా సొమ్మును అందజేసిన పోస్టల్ శాఖ అధికారులు.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రత్నం అశోక్ అనే యువకుడు పోస్టల్ శాఖలో టాటా ఏఐజి ప్రమాద బీమా పాలసీకి ధరఖాస్తు చేసుకున్నాడు. గత నవంబర్ 18వ తేదీన దొనబండ పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదవశాత్తు అశోక్ కి రోడ్డు ప్రమాదం జరిగి తీవ్రంగా గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొంది పూర్తిగా కోలుకున్నాడు. అతనికి మంజూరైన లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కు,పూర్తి పరిహారాన్ని గుల్లకోట పోస్టాఫీసు వద్ద పోస్టల్ అధికారులు మరియు సిబ్బంది బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల పోస్టాఫీసుకు చెందిన అసిస్టెంట్ సూపరింటెండెంట్ అధికారి రాథోడ్ రామారావు మాట్లాడుతూ రత్నం అశోక్ పోస్టాఫీసులో 520 రూపాయల ప్రమాద భీమ చేసుకున్నాడు , ప్రమాదవశాత్తు ముత్యంపేట గ్రామానికి చెందిన రత్నం అశోక్ అనే యువకుడు గత సంవత్సరం అక్టోబర్ నెలలో పోస్టల్ శాఖలో 520 రూపాయలప్రమాద భీమా పాలసీ చేసుకోగా వారికి మంజూరు అయిన ప్రమాద భీమా లక్ష రూపాయలు చెక్కను రత్నం అశోక్ అందించడం జరిగింది అని తెలిపారు.అనంతరం ఐపిపిబి సీనియర్ మేనేజర్ వెంకట స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ప్రమాద బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానంతరం అధికారులు,సిబ్బందిని గ్రామస్థులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ వెంకట స్వామి, ఐబీపీబీ మేనేజర్ సాగర్,గుల్లకోట బీపీఎం తిరుపతి రెడ్డి, ఎస్ పి ఎం సుప్రియ, బీపీఎం లు మరియు గుల్లకోట గ్రామ పెద్దలు,గ్రామాస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ గుంత ప్రమాదకరం..



**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ వెళ్లే దారిలో గుంత ప్రమాదకరంగా తయారైంది. రైల్వే వంతెన ప్రారంభం నుండి కొండూరు కాంప్లెక్స్ కు వెళ్లే దారిలో గుంత ఏర్పడి ప్రమడకరంగా మారడంతో వాహన చోదకులకు, పాదచారులకు పరీక్షగా మారింది. వాహనం అదుపుతప్పి గుంతలో పడిందంటే ప్రమాదం తప్పదు.గతంలో ఈ గుంతను నామమాత్రంగా పూడ్చి వేసి చేతులు దులుపుకున్నారు. ఈ సమస్య మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం లో గుంత ప్రమాదకరంగా వుండటంతో పాదచారులు,వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**-వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా కిషాన్ సెల్ అధ్యక్షులు నర్శింహారెడ్డి..**

**హసన్ పర్తి జనవరి 7(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**

వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికి ఒక ఎకరాకు ఏడాదికి 12వేలను రైతు భరోసా పథకం ద్వారా అమలు చేస్తుండడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని హన్మకొండ జిల్లా కిషాన్ సెల్ అధ్యక్షులు పింగిళి వెంకట్రాం నర్శింహారెడ్డి అన్నారు.మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూడు గ్యారెంటీలు అమలు చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సిఎం చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా నర్శింహారెడ్డి మాట్లాడుతూ గుట్టలకు, వెంచర్లకు 'రైత భరోసా ఇవ్వం..ఆర్ధిక ఇబ్బందులు ఎన్నున్నా%ౌ%గత పాలకులు మోపిన అప్పుల భారం ఎంతున్నా%ౌ%అన్నదాతకు ఇచ్చిన మాటకు కట్టుబడి%ౌ%ఆరునూరైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సిఎంకి దక్కిందని తెలిపారు.భూమి లేని ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12 వేలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందని పేర్కోన్నారు. ఈ మేరకు 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు,రైతులు, పేదలకు ప్రయోజనం చేకూర్చే,ఈ మూడు పథకాలను,గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 నుండి అమలు చేయడం శుభదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు డివిజన్ పోరెడ్డి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.గ్రామ పార్టీ అధ్యక్షులు.మహిళా సంఘాలు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తదితరులు పాల్గోన్నారు.